
ప్రజాశక్తి

గురువారం 1 డిసెంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







విద్యాదీవెన చెక్కు అందజేస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వెనుకబాటుతనాన్ని అధిగమించేందుకు విద్యే ఆయుధమని గుర్తించి విద్యారంగ అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకుండా పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'జగనన్న విద్యాదీవెన' నాల్గో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్, శాసనమండలి సభ్యురాలు పోతుల సునీత, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతలతో కలిసి లబ్ధిదారులైన విద్యార్థులకు రూ.34,97,81,299 విలువైన మెగా చెక్కును ఆయన అందించారు. కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, బి.సి. సంక్షేమ అధికారి అంజల, మైనార్టీల సంక్షేమ అధికారి ఝాన్సీ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ అధికారి అర్చన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా ప్రజాభిప్రాయ సేకరణ

- పర్యావరణంపై అభిప్రాయ సేకరణ పేరుతో భూసేకరణ వ్యవహారం
- పక్కనబెడుతున్న అధికారులు
- విలువైన భూములు, పొలాలు, పంటల సంగతేంటున్న రైతులు
- జిల్లాలో బెంగుళూరు-విజయవాడ రహదారి, నిమ్జ్‌కు భూసేకరణలు



కనిగిరిలో ప్రజాభిప్రాయసేకరణ సభ తీవ్ర ఆలస్యం కావడంతో వెనుదిరిగి వెళ్లిపోతున్న రైతులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

బెంగుళూరు-విజయవాడ ఆరు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి కోసం భూసేకరణ ఆగమేఘాలపై పూర్తిచేయాలని ప్రభుత్వం జిల్లా అధికారులను ఆదేశించింది. రెండేళ్లలో ఈ రహదారిని పూర్తి చేయాల్సి ఉంది. అందుకు భూసేకరణ ప్రక్రియలో ఎక్కడా ఎలాంటి అవరోధాలు లేకుండా సేకరించి రహదారి కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సి ఉంది. ఇందుకోసం అధికారులు రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేశారు. ఆయా గ్రామాల ద్వారా రహదారి కోసం సేకరించాల్సిన భూములపైనా ఓ అవగాహనకు వచ్చారు. తహశీల్దార్ల ద్వారా గ్రామాల్లో ఈ పాటికే భూసేకరణ జరుగుతుందనే సమాచారం ఇచ్చారు. రైతుల్లోనూ భూసేకరణకు సిద్ధం కావాలనే భావనను కలిగిస్తున్నారు. అయితే ప్రస్తుతం గ్రీన్‌ఫీల్డ్ రహదారితో పాటు కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటుచేసే నిమ్జ్‌కు కూడా భూసేకరణ చేయాల్సి ఉంది. అయితే అధికారులు ఇప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో సదస్సులు పెడుతున్నారు. కాలుష్యమండలి ఆధ్వర్యంలో జరుగుతున్న సభలకు జేసీ వెళుతున్నారు. నిమ్జ్ వల్ల ఫ్యాక్టరీలు వస్తే కాలుష్య సమస్య వస్తుందా? లేదా? అనేదీ పర్యావరణశాఖ తేల్చాల్సి ఉంది. స్థానికంగా ఉండే జనానికి ఏమి తెలుసు అనేది ఆలోచించాలి. పామూరు మండలంలో కాలుష్యమండలి అభిప్రాయ సేకరణ పేరుతో సభ ఏర్పాటు చేశారు. అందులో పాల్గొన్న జేసీ అభిషిక్త్ కిషోర్ కూడా ఫ్యాక్టరీలు, కంపెనీలు వస్తే ఉపాధి కలుగుతుందని చెప్పారు. ఉన్నతాధికారిగా ఆయన ధర్మం అక్కడ నిర్వర్తించారు. అయితే అక్కడ పెట్టే ▶ 3లో

చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

గుంటూరు రేంజి డిఐజి త్రివిక్రమ్‌వర్మ



మాట్లాడుతున్న డిఐజి త్రివిక్రమ్‌వర్మ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా ఎస్పీ తీసుకున్న చర్యల వల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని గుంటూరు రేంజి డిఐజి డాక్టర్ సిఎం.త్రివిక్రమ్‌వర్మ తెలిపారు. బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం డిఐజి వార్షిక తనిఖీలు నిర్వహించారు. సర్కిల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న కేసు డైరీలను, వివిధ రికార్డులను పరిశీలించారు. సర్కిల్ పరిధిలో విచారణలో ఉన్న గ్రేవ్ కేసుల పురోగతి, దర్యాప్తు జరిగిన తీరు.. తదితర అంశాల గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. దర్యాప్తులో ఉన్న కేసులలో వత్తి నైపుణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను అరెస్ట్ చేయాలని, వేగవంతంగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. డిఐజి త్రివిక్రమ్‌వర్మ విలేకరులతో మాట్లాడుతూ వార్షిక తనిఖీల్లో భాగంగా ఈ రోజు బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశామన్నారు. బాపట్ల రూరల్ సర్కిల్ పరిధిలోని బాపట్ల రూరల్, కర్లపాలెం, చందోలు, వెదుళ్లపల్లి పోలీస్‌స్టేషన్‌ల అధికారులతో, సిబ్బందితో, గ్రామ సచివాలయ మహిళా పోలీస్ సిబ్బందితో డిఐజి మాట్లాడారు. అనంతరం డిఐజి మరియు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బాపట్ల రూరల్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ.శ్రీనివాసరావు, జిల్లా ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి వేణుగోపాలరెడ్డి, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు వెంకటప్రసాద్, పున్నారావు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద నిరసన జాగరణ కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన జాగరణ

8లో ▶



మాట్లాడుతున్న డిపిఒ నారాయణరెడ్డి


ప్రణాళికలు తయారు చేయాలి : డిపిఒ

ప్రజాశక్తి-మార్కాపురం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విడుదల అయ్యే నిధులను ఎలాంటి అభివృద్ధి పనులకు ఖర్చు చేయాలనే అంశంపై గ్రామ పంచాయతీ పరిధిలో ప్రణాళికలు తయారు చేయాలని డిపిఒ జివి.నారాయణరెడ్డి తెలిపారు. ఎంపిడిఒ కార్యాలయంలో డివిజన్ స్థాయిలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారీపై రెండు రోజుల పాటు నిర్వహించనున్న టిఒటిల శిక్షణ తరగతులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి అంచనాలతో ప్రణాళికలను తయారు చేసుకోవాలన్నారు. అనంతరం పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. క్లాప్ మిత్ర వేతనాలు త్వరితగతిన చెల్లించాలని, ఎస్‌డబ్ల్యుపిసి షెడ్ నిర్మాణాలు పూర్తి చేయాలని, ఇంటి పన్ను వసూళ్ల వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ టి.చందన, ఎంపిడిఒలు, విస్తరణాధికారులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకం

వరికూటి అశోక్‌బాబు



స్థానికులతో మాట్లాడుతున్న అశోక్‌బాబు

శింగరాయకొండ : ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకం అందాలని వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. శింగరాయకొండ -4 సచివాలయ పరిధిలోని మల్లి తోట, చంద్రబాబు నాయుడు కాలనీ, మాగుంట సుబ్బారామిరెడ్డి కాలనీ, డాక్టర్ అంబేద్కర్ నగర్, బాలాజీ నగర్లో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ కాలనీల్లో సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన అశోక్‌బాబు త్వరంలో సైడు కాలువల నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఎంపిపి కట్టా శోభారాణి ,వైస్ ఎంపిపి సామంతులు రవికుమార్ రెడ్డి , కో ఆప్షన్ మెంబర్ ఎస్‌డి. సర్దార్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ షేక్ లియాఖత్, దేవస్థాన చైర్మన్ పామర్తి మాధవరావు, వైసిపి నాయకులు షేక్ సలీం బాషా, ఎస్‌కె. సలీం , ఎస్‌కె. పటేల్ ,వార్డు సభ్యులు ముజీబ్ , కరీం, నున్నా బ్రహ్మయ్య , దొడ్డ కరుణాకర్ రెడ్డి, షేక్ సుల్తాన్, పాశం శ్రీనివాస రావు ,వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి, రాజు ,వెంకటేశ్వర రెడ్డి ,కోనపురెడ్డి శివశంకర్ ,మాజీ సర్పంచి రాయి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

మిరప తోటలు పరిశీలన

యర్రగొండపాలెం : మండల పరిధిలోని గంగపాలెం, బోయలపల్లి గ్రామాలలో రైతులు సాగు చేసిన మిరప తోటలను ఉద్యాన అధికారి ఆదిరెడ్డి బుధవారం పరిశీలించారు.

మెదడుకు పదును పెట్టాలి

తర్లుపాడు : విద్యార్థి దశలో యువత మెదడుకు పదును పెడితే వారు బావి తరాలకు మంచి పౌరులుగా ఎదుగుతారని ఎమ్మెల్యే కె.నాగార్జున రెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నియోజక వర్గ స్థాయిలో డ్యాన్స్, మోనో యాక్షన్, వక్తత్వ పోటీలు బుధవారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో చర్చ గోష్టి నిర్వహించి వారిలోని నైపుణ్యాన్ని తెలుసుకొనే ప్రయత్నించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కసెట్టి జగన్‌బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా పఠాన్ సర్దార్‌ఖాన్ పాఠశాల అభివద్ధికి రూ.4వేల విరాళంగా అందజేశారు. ఈ కార్యక్ర మంలో వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జడ్‌పిటిసి ఇందిరా, ఎంఇఒ డి.సుజాత, సర్పంచి పల్లె పోగు వరాలు, పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

మార్కాపురం : మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి సతీమణి కల్పన దాతృత్వం చాటుకున్నారు. స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగ పాఠశాల విద్యార్థులకు దుస్తులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ భాను పాల్గొన్నారు.

విత్తన శుద్ధి తప్పనిసరి

మార్కాపురం : సాగుకు ముందే విత్తనశుద్ధి చేసు కోవాలని, ఎఒ దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండలం లోని పెద్దనాగులవరం గ్రామంలో రైతులు సాగు చేసిన పత్తి, కంది, జొన్న, పెసర, మినుము పంటలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భూగర్భ జల శాఖ ఎపిడి రోశమ్మ పంటలకు నీటి వినియోగ ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిఇఒ నాగవేణి, సార్డ్స్ సంస్థ టీమ్ లీడర్ సిలార్, లక్ష్మయ్యపాల్గొన్నారు.

ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA 268/2021

ఇన్

ఓ.ఎస్.నెం:502/21

V. తిరునారాయణ వగైరాలు .....పిటిషనర్లు

వర్సెస్

G.హసిన వగైరాలు ....రెస్పాండెంట్

టు

డి4) పొదిలి వీరయ్య, తండ్రి హనుమయ్య

దారావారితోట, ఒంగోలు

పిటిషనర్లు మీ వగైరాల పై పర్మినెంట్ ఇంజక్షన్ దావా తీర్మానం అయ్యేవరకు టెంపరరీ ఇంజక్షన్ ఉత్తర్వులు కోరుచు పై నెంబర్ న పిటిషన్ దాఖలు చేయగా నోటీసు నిమిత్తం తేది :14-12-2022 కి వాయిదా వేశారు కావున వాయిదా రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలయును లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

M.అజయ్ బాబు

G.రామమూర్తి

న్యాయవాదులు,ఒంగోలు

దావా సమను

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం: 502/21

V. తిరునారాయణ వగైరాలు ..... వాదులు

వర్సెస్

G.హసిన వగైరాలు .... ప్రతివాదులు

టు

డి4) పొదిలి వీరయ్య, తండ్రి హనుమయ్య

దారా వారి తోట, ఒంగోలు

వాదులు మీ వగైరాల పై పర్మినెంట్ ఇంజక్షన్ నిమిత్తం తేది 14.12.2022 కి వాయిదా వేశారు కావున వాయిదా రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలయును లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

M.అజయ్ బాబు

G.రామమూర్తి

న్యాయవాదులు,ఒంగోలు

నోటీసు ఆర్డరు 21, 64 రూలు

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.O.No: 9 / 2021 of O.S. No: 239 / 2014

యగిటాల నారాయణ - డిక్రీ హోల్డర్ / వాది

ఎదిరి

పాలపర్తి వెంకటేశ్వర్లు - జె.డి.ఆర్ / ప్రతివాది

To,

పాలపర్తి వెంకటేశ్వర్లు, తండ్రి **రాములు,** ఎస్.బి.ఐ. దగ్గర కందుకూరు రోడ్డు, పామూరు గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

అను వారికి పై నంబరు Execution Petiton లో డిక్రీ హోల్డర్ తీర్పు ఋణగ్రస్తుడవైన మీపై, డిక్రీ కాబడిన సొమ్ము రాబట్టుకొనుటకు పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. సదరు విషయమై మీకు కోర్టు వారి ద్వారా మరియు పోస్ట్ ద్వారా నోటీసులు జారీ చేసినప్పటికీ ఏదో ఒక కారణము వలన జారీ అగుట లేదు. దావా నోటీసు నిమిత్తము **తేది: 09-12-2022** న **ఉదయము 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా కాని, లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమున విమర్శించి తీర్మానించబడును.

వాయిదా : 09-12-2022

పి.ఆర్.కె. మురళి

అడ్వకేట్, కందుకూరు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.P.No. 41 / 2019

ఆవుదారి సుధాకర్ - పిటిషనర్

Vs

మోటుమర్రి కోటేశ్వర రావు

మరియు వగైరాలు - రెస్పాండెంట్స్

To,

మోటుమర్రి కోటేశ్వర రావు, తండ్రి **వెంకట సుబ్బారావు,** వ్యాపారం, R/o. పెట్లూరు గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా.

అయ్యా

పై నెంబరు ఇన్‌సాల్‌వెన్సీ పిటిషన్‌లో పిటిషనర్, నీ మీద పిటిషన్ దాఖలు చేసియుండుటవలన నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసు పంపించిననూ జారీ కానందు వలన, పై కోర్టువారు నీకు నోటీసు ఈ ప్రకటన ద్వారా తెలియజేయమని పై పిటిషన్‌ను **తేది 02-12-2022** నకు వాయిదా వేయబడివున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 నిమిషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరై నీ సంజాయిషీని స్వయంగా గాని, లాయర్ ద్వారా గాని తెలుపుకొనవలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేది యందు నీవు హాజరు కానియెడల నీ పరోక్షమందు పై పిటిషన్‌ను తీర్మానించెదరు.

వాయిదా: 02-12-2022

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

శ్రీ పెన్నా కృష్ణయ్య

శ్రీ నాదెళ్ళ యల్లమందరావు

పిటిషనర్ తరపు అడ్వకేట్స్, కందుకూరు-523105

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్ :118/2022

చల్లా ఓబులమ్మ ...వాది

వర్సెస్

కాటూరి విజయలక్ష్మి ... ప్రతివాది

టు,

కాటూరి విజయలక్ష్మి, భర్త శ్రీనివాసులు,

నిర్మలా కాన్వెంట్ దగ్గర, విశ్వనాధపురం,

పొదిలి, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ వాది దావా ప్రాంసరీ నోటు తాలూకు పరిహారాన్ని రాబట్టే నిమిత్తం మీ మీద దావాను దాఖలు దాఖలు చేయగా మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ 13-12-2022 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొన వలయును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 13-12-2022 ఇట్లు

తాటికొండ రామ్మోహన్‌రావు,

వాది తరుపు అడ్వకేట్, పొదిలి,

సెల్ :9885636729.

దావా సమను

ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం: 322/2018

Ch.ఆంజనేయులు ..... వాది

వర్సెస్

K.రామాంజనేయులు .... ప్రతివాది

టు

కందిమళ్ళ రామాంజనేయులు,

తండ్రి నారాయణస్వామి 1st లైన్, సుజాతనగర్

తాలూకా పోలీస్ స్టేషన్ దగ్గర, ఒంగోలు

వాది మీపై ప్రో నోటు బాకీని రాబట్టు కొనుటకు పై నెంబరు న దావా చేయగా మీ నోటీసు నిమిత్తం తేది 08-12-2022 కి వాయిదా వేశారు కావున వాయిదా రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలయును లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

M.అజయ్ బాబు

G.రామమూర్తి

న్యాయవాదులు,ఒంగోలు

దావా సమన్లు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 42/2022

Between :

కడియాల కోటేశ్వరమ్మ ...వాది

V/S

దొడ్డా వసంతరావు & వగైరాలు ..... ప్రతివాదులు

To

దొడ్డా వసంతరావు S/o. భూషయ్య

R/o బొబ్బేపల్లి (అద్దంకి DMC)

పై నంబరు దావాలోనివాది మీపై Permanent in Junction వగైరాల పరిహారముల నిమిత్తం దావాదాఖలు చేయగా, మీకు దావా సమన్లు ఎన్నిసార్లు పంపినను జారీ కానందున శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం ది: 21-12-2022 నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు ది:- 21-12-2022న ఉదయం గం. 10:30 ని.లకు హాజరు అయి. మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.

ఇట్లు

శ్రీ కొల్లా నరేంద్ర కుమార్

వాది తరుపు న్యాయవాది,పర్చూరు

Cell No :- 9440638201.

దావా సమన్లు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 220/2022

Between -

కొల్లా సాంబశివరావు ....వాది

V/s

కొసనా రాంప్రసాదు .....ప్రతివాది

To

కొసనా రాంప్రసాదు S/o(లేటు)

నారాయణ Flat No :- 301, లక్కీ హెూమ్స్

అపార్టుమెంటు కళ్యాణ పురి కాలనీ పర్చూరు

(Parchur DMC).

పై నెంబరు దావాలోని వాది, మీపై ప్రోనోటు బాకీ రాబట్టు కొను నిమిత్తం దావాదాఖలు చేయగా మీకు దావా సమన్లు పంపిననూ జారీ కానందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పైనెంబరు దావా మీ హాజరు నిమిత్తం ది- 12-12-2022 వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు ది:12-12-2022న ఉదయం గం 10:30 ని.లకు హాజరుఅయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

ఇట్లు

శ్రీ కొల్లా నరేంద్ర కుమార్

వాది తరుపు న్యాయవాది,పర్చూరు

Cell No :- 9440638201.

దావా సమన్లు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S No : 262/2022

మువ్వల వెంకటేశ్వర్లు ...వాది

V/s

మువ్వల సుబ్రహ్మణ్యం ...ప్రతివాది

To,

మువ్వల సుబ్రహ్మణ్యం, S/o ఆంజనేయులు

Door No: 12-31. R/o పర్చూరు

(Parchur DMC)

పై నెంబరు దావాలోని వాది మీపై ప్రో నోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావాదాఖలు చేయగా, మీకు దావా సమన్లు పంపిననూ జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు దావా మీ హాజరు నిమిత్తం ది: 29-12-2022 నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు ది: 29-12-2022. న ఉదయం గం 10:30 ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

ఇట్లు

శ్రీ కొల్లా నరేంద్ర కుమార్

వాది తరుపు న్యాయవాది,పర్చూరు

Cell No :- 9440638201.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెంబర్ :180/2022

వొలేటి అరుంధతి అలియాస్ వొలేటి అరుంధతి గారు ...వాది

వర్సెస్

మంచికంటి వెంకట రంగసుబ్బరాయుడు ...ప్రతివాది

టు,

మంచికంటి వెంకట రంగసుబ్బరాయుడు

తండ్రి శ్రీనివాసరావు, డోర్ నెం:6/41,

నక్కవారి వీధి, బేస్తవారిపేట గ్రామం

మరియు మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ వాది దావా ప్రాంసరీ నోటు పరిహారాన్ని రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావా సమను జారీ నిమిత్తము తేదీ 07-12-2022 నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం 10:30 గంటలకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొన వలయును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేదీ : 07-12-2022 ఇట్లు

తాటికొండ రామ్మోహన్‌రావు,

వాది తరుపు అడ్వకేట్, పొదిలి,

సెల్ :9885636729.

ప్రజాశక్తి
గురువారం 1 డిసెంబరు 2022

గడ్డి మందు తాగి గిరిజనుడు ఆత్మహత్య



ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్ల గిరిజన గూడేనికి చెందిన కుడుముల వెంకటేశం(21) బుధవారం గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలలో మృతి చెందాడు. పాలుట్ల గిరిజన గూడేనికి చెందిన వెంకటేశం డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరి మానుకున్నాడు. ఇంట్లో కొద్దిపాటి ఘర్షణ జరిగి అతని తల్లి మందలించడంతో మంగళవారం ఇంట్లో ఉన్న గడ్డి మందును తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న బంధువులు వెంకటేశంను హుటాహుటిన యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చేర్పించారు. డాక్టర్ శ్రీనివాసరావు వెంకటేశంకు ప్రాథమిక చికిత్సలు అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరులోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి పంపించారు. అక్కడ చికిత్స పొందుతూ వెంకటేశం మరణించాడు.

టూరిస్టు బస్సు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల



మృతి చెందిన దేసు వెంకట సుబ్బారావు

పెద్దదోర్నాల అయ్యప్ప గుడి సమీపంలో అయ్యప్ప దీక్షాపరులతో శ్రీశైలం వెళ్తున్న టూరిస్టు బస్సు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. ఈ ప్రమాదంలో పెద్దదోర్నాల పట్టణానికి చెందిన దేసు వెంకట సుబ్బారావు(56) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల ప్రకారం.. విజయనగరానికి చెందిన ఎపి 28 టిసి 1122 నెంబరు గల టూరిస్టు బస్సు బుధవారం తెల్లవారు జామున 5.30 గంటల సమయంలో అయ్యప్ప గుడి సమీపానికి చేరుకుంది. అదే సమయంలో అయ్యప్ప దీక్షాపరుడు, గురుస్వామిగా పిలవబడుతున్న దేసు వెంకటసుబ్బారావు అయ్యప్ప గుడికి పూజ నిమిత్తం వస్తున్నారు. రహదారి మార్జిన్‌లో వెళ్తున్న వెంకటసుబ్బారావును వెనుక నుంచి బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వెంకటసుబ్బారావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. పెద్దదోర్నాల ఎస్ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లిరోజు.. చావు రోజు అనుకోలేదు..

నవంబర్ 30వ తేదీ దేసు వెంకటసుబ్బారావు పెళ్లి రోజు కూడా. అయ్యప్ప దీక్షను ఇప్పటి వరకు 24 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా పెళ్లిరోజున అయ్యప్ప దీక్షాపరులకు భోజనం ఏర్పాట్లు తలపెట్టాడు. ఇంతలో టూరిస్టు బస్సు మృత్యువు రూపంలో వచ్చి కబళించింది. అయ్యప్పలందరికీ భోజన ఏర్పాట్లతో సంతోషంగా గడపాల్సి ఉండగా... పెళ్లి రోజు చావురోజుగా వస్తుందని ఊహించలేదని ఆయన భార్య లక్ష్మిదేవి రోదిస్తోంది.

టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎరిక్షన్‌బాబు పరామర్శ

దేసు వెంకటసుబ్బారావు మృతి విషయం తెలుసుకున్న టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పెద్దదోర్నాలకు చేరుకున్నారు. వెంకటసుబ్బారావు మృతదేహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.



జిల్లా జట్టుకు ఎంపికైన బాలికలు

బాలికల హాకీ జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా: అండర్-14 బాలబాలికల హాకీ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు ఎంపికలు మండలంలోని చెరువుజమ్ముల పాలెం జెడ్‌పి పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఎంపికలను బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పివిజె రామారావు ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు చేపట్టిన ఎంపికలకు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 150 మంది బాలబాలికలు హాజరవగా బాలుర జట్టుకు 18 మందిని, బాలికల జట్టుకు 18 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎస్‌ఎం సుభాని, కె పుండరీకాక్షయ్య, పిఇటిలు పాల్గొన్నారు.

రీ సర్వేకు రైతులు సహకరించాలి: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రేపల్లె: భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలని ఆర్డీవో జగన్నాథం పార్థసారథి కోరారు. సోమవారం కారుమురు పంచాయతీలో భూ రీసర్వేను ప్రారంభించారు. రైతులకు ఎటువంటి సందేహాలు ఉన్నా వీఆర్వోలు, సర్వేయర్లను సంప్రదించి పరిష్కరించుకోవాలని సూచించారు. వందేళ్ల తర్వాత కూడా భూములను రీసర్వే చేసేవిధంగా ఆధునిక టెక్నాలజీతో సర్వే ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులంతా తమ భూములను రీసర్వే చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వీర వసంతరావు, రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఐజి వర్మ

ప్రజాశక్తి-భట్టిప్రోలు



మహిళా పోలీసులతో మాట్లాడుతున్న డిఐజి

రేపల్లె పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని వేమూరు పోలీస్ స్టేషన్‌ను బుధవారం గుంటూరు రేంజ్ డిఐజి త్రివిక్రమ వర్మ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌ను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. సైబర్ నేరాలు, పెండింగ్ కేసులపై అరా తీశారు. ముఖ్యంగా ఒంటరి మహిళల గృహాలను ప్రతి రోజు సందర్శించి వారికి భరోసాను కల్పించాలని సిబ్బందికి సూచించారు. మహిళా పోలీసులతో మాట్లాడి తగిన సలహాలు సూచనలు అందించారు. ఈయన వెంట బాపట్ల ఎస్పి వకుల్ జిందాల్ ఇతర పోలీస్ అధికారులు ఉన్నారు.

గణితం స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-చెరుకుపల్లి: విద్యార్థులు ఇష్టపడి చదవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చునని గుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ మంచాల విజయ్ కిషోర్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన గణిత దీప్తి పదో తరగతి గణితం స్టడీ మెటీరియల్‌ను బుధవారం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మొత్తం 168 మంది విద్యార్థులకు గణితం స్టడీ మెటీరియల్ అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి లాజర్, గణిత ఉపాధ్యాయులు రాంబాబు, మోర్ల వెంకటేశ్వరరావు, యరగల్ల నాంచారయ్య, అత్తోట వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-చుండూరు: చుండూరు మండలం వలివేరు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్బికేల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ మెరుగు నాగార్జున గారు ప్రారంభం చేశారు. చుండూరు మండలంలో మొత్తం 13 ఆర్బికే కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో 1,960 రేటు ఉన్న ధాన్యానికి ఈ సంవత్సరం వంద రూపాయలు పెంచుతూ 2,060 రూపాయల చొప్పున ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ యార్లగడ్డ భాగ్యలక్ష్మి, జడ్పిటిసి దాట్ల సౌజన్య, ఎంపీపీ జాలాది రూబెన్, చుండూరు సర్పంచ్ ఉయ్యూరు అప్పిరెడ్డి, సర్పంచులు వ్యవసాయ శాఖ ఏవో ఆదంబాబు, ఎంపిడిఒ సుగుణమ్మ, తహశీల్దారు కనకదుర్గ, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సంతకాలు పెట్టించుకుంటే సరిపోతుందా?

ప్రజాశక్తి-కర్లపాలెం: కర్లపాలెం మండల సర్వసభ్య, బడ్జెట్ సమావేశానికి ప్రజా ప్రతినిధులను పిలిచి బడ్జెట్ సమావేశపు వివరణ కాపీలు ఇవ్వకుండా చివరకు సంతకాలు పెట్టించుకుంటే సరిపోతుందా అని ఎంపిటిసి తాండ్ర సాంబశివరావు అన్నారు. బుధవారం కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపీపీ యారం వనజ అధ్యక్షతన, ఎంపిడివో ఎలీషాబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సాంబశివరావు మాట్లాడుతూ తమను ఎన్నుకున్న ప్రజలకు తాము సమాధానం చెప్పవలసిన అవసరం లేదా అంటూ ప్రశ్నించారు.

సాంఘిక దురాచారాలపై కలమెత్తిన 'గురజాడ'

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన వారిలో గురజాడ అప్పారావు ప్రముఖులని, సాంఘిక దురాచారాలను రూపుమాపడానికి కలాన్ని ఒక బలమైన ఆయుధంగా ఉపయోగించిన మహోన్నత సాహితీవేత్త అని బాపట్ల సాహితీ భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ క్లినిక్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన గురుజాడ అప్పారావు 107వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. సభకు ప్రజాకవి వైద్య విద్వాన్ డాక్టర్ ఎస్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఆనాడు సమాజంలో పాతుకుపోయిన కన్యాశుల్కం దురాచారాన్ని రూపుమాపటానికి కన్యాశుల్కం నాటకాన్ని, బాల్యవివాహాలను దూరం చేయటానికి పుత్తడి బొమ్మ పూర్ణమ్మ రచనలను చేశారని అన్నారు. మర్రి మాల్యాద్రిరావు, ఆదం షఫీ మాట్లాడారు. ఈ సభలో జాకబ్, ఎన్ కృష్ణ, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు, మురళీ రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొని గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

భవన నిర్మాణ కార్మిక మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లెలో ఈ నెల 4న జరగనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక సీఐటీయూ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభలు జయప్రదం కోరుతూ పోస్టర్స్ ఆవిష్కరణ అనతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికుల సమస్యలు మీద చర్చలు జరిపి నూతన నాయకత్వం ఏర్పాటు కోసం జిల్లా ఏర్పడినా తర్వాత ప్రథమ మహాసభ రేపల్లెలో డిసెంబర్ 4తేదీ ఉదయం రేపల్లె, సీతారామయ్య కల్యాణ మండపంలో జరుగుతుంది. మరియు సాయంత్రం 3 గంటలకు నెహ్రూ బొమ్మ సెంటర్లో బహిరంగసభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథులుగా ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు హాజరు కానున్నారు. రేపల్లె నియోజకవర్గ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ ధర్మరాజు, సీఐటీయూ నాయకులు ఆర్ భిక్షాలు, కె ఆశీర్వాదం, డి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా ప్రజాభిప్రాయ సేకరణ

(మొదటిపేజీ తరువాయి)

పరిశ్రమలు ఏమిటి? వాటి వల్ల లాభనష్టాలు ఏమిటి? ఫ్యాక్టరీల నుంచి వచ్చే వ్యర్థాల ప్రభావం ఎలా ఉంటుందనే సమాచారం అధికారుల నుంచే జనానికి ఇవ్వాలి. దీనిపై అధ్యయనం చేయాల్సి ఉంది. ప్రజలకు అక్కడ ప్రభుత్వం నుంచి గానీ, కంపెనీల నుంచి గానీ ఎటువంటి ప్రాజెక్టులు చేపట్టేదీ కనీసం సమాచారం కూడా ఇవ్వకుండా అభిప్రాయ సేకరణ అనే దాంట్లో అర్థం ఉందా? అనేదీ చర్చగా మారింది. పదేళ్ల క్రితం నిమ్జ్‌ను ప్రకటించారు. తర్వాత వదిలేశారు. ఇప్పుడు మళ్లీ ఫ్యాక్టరీల ఏర్పాటు పేరుతో భూసేకరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. రైతుల్లో అనేక అపోహలు కలుగుతున్నాయి. అభిప్రాయం పక్కకు పోయింది. ముందు భూముల పరిస్థితి ఏమిటని రైతులు అడుగుతున్నారు. విలువైన భూములు, పంట పొలాలు, ఆస్తుల గురించి చెప్పాలని కోరుతున్నారు. భూములు పోతే తమకు ప్రత్యామ్నాయం ఏమిటని అడుగుతున్నారు. పామూరు మండలంలో ఇటీవల జరిగిన అభిప్రాయ సేకరణలో ఇదే చెప్పారు. అద్దంకి సమీపంలో ముప్పవరంలోనూ అభిప్రాయ సేకరణ జరగ్గా అక్కడా భూములకు పరిహారం తేల్చాలని రైతులు కోరారు. బుధవారం నాడు కనిగిరిలో నిర్వహించిన అభిప్రాయ సేకరణలోనూ కాలుష్య వ్యవహారం వదిలేసి రైతులు భూములకు ఇచ్చే ధరలపై మాట్లాడారు. వాస్తవానికి రోడ్డుకు కాలుష్యమండలి అభిప్రాయం పెద్దగా అవసరం లేదు. అంటే ఈ అభిప్రాయ సేకరణలు మొక్కుబడిగా సాగుతున్నాయని విధితమవుతోంది. రైతులు భూముల విషయం అడుగుతుంటే అధికారులు మాత్రం దాన్ని తర్వాత మాట్లాడతామని, ఇప్పుడు కాలుష్యం మీదే అభిప్రాయం చెప్పాలని కోరుతున్నారు. ఆరు వరుసల రోడ్డు వల్ల కాలుష్యం ఏమి ఉంటుందనేదీ ఆలోచించాలి. రసాయన, ఇతర ప్రమాదకరమైన ఫ్యాక్టరీలు పెడితే వాటిపై నిజంగానే కాలుష్య మండలి అభిప్రాయ సేకరణ చేసినా ఫలితం ఉంటుంది. భూములపై మాత్రం రైతుల్లో అపోహలున్నాయి. రహదారికి సేకరించే మండలాల్లో భూములు ఎకరం ధర రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షల వరకూ ధర పలుకుతోంది. ఇదే విషయాన్ని అధికారులను రైతులు అడుగుతున్నారు. ధర విషయం తర్వాత అని అధికారులంటున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములకు పరిహారం ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. కడప, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో సేకరించే భూములకు ఇంకా ధర నిర్ధారణ కాలేదు. ప్రైవేటుగా ఉన్న ధరలు భారీగానే ఉన్నాయి. ఈ స్థాయిలో ధరలు ఇస్తారా? లేదా? అనేదీ రైతుల్లో చర్చ సాగుతోంది. సన్న, చిన్నకారు రైతుల్లో మాత్రం భూమి పోతే ప్రత్యామ్నాయం ఏమిటనే ఆలోచనలో పడ్డారు. భూసేకరణ ప్రక్రియ మాత్రం వేగంగానే సాగుతోంది. పరిహారం తేల్చాలని రైతులు కోరుతున్నా దాని వ్యవహారంపై అధికారులు మాత్రం నోరు మెదపడం లేదు.

వెల్లటూరు వైద్యశాలకు మెరుగైన వసతులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు: మండలంలోని వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి తెలిపారు. బుధవారం వైద్యశాల అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు పలు అంశాలపై చర్చించారు. ప్రతి రోజూ నమోదయ్యే ఓపీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రామలక్ష్మి, సిబ్బంది, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు వడ్డెర కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 73 మంది విద్యార్థులకు పుస్తకాల తాతయ్య చిమటా వెంకటేశ్వర్లు నోటు పుస్తకాలను అందించారు. గత 19 సంవత్సరాలుగా ఇంకొల్లు, పర్చూరు తదితర మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలు అందిస్తున్నట్లు వెంకటేశ్వర్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు షేక్ మస్తాన్‌వలి పుస్తకాల తాతయ్యను అభినందించారు. కార్యక్రమంలో స్టాలిన్‌పేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె ప్రభాకర్, కె స్నేహలత, బి అనిత, కె నాగేశ్వరరావు, సయ్యద్ కరీమ, వి పద్మ తదితరులు పాల్గొన్నారు.

డైనింగ్ హాలు ప్రారంభం

ప్రజాశక్తి-సంతమాగులూరు

ప్రతి ఒక్క విద్యార్థి పట్టుదలతో చదివి క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని చవిటిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు భోజనం చేసేందుకు (డైనింగ్ హాల్)ను జన చైతన్య హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ గుంటూరు వారి సహకారంతో, 27 లక్షల 60 వేల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన భోజన గదిని రవికుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య హౌసింగ్ సంస్థ ప్రతినిధులు, టిడిపి నాయకులు ధూపాటి ఏసోబు, గంజి శ్రీను, పెరుమాళ్ల వీరయ్య, మాదాల సుబ్బారావు, కొనికి శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్‌గా అహ్మద్ హుస్సేన్

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం



ర్యాలీలో పాల్గొన్న హుస్సేన్

మండలంలోని ఛందోలు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అహ్మద్ హుస్సేన్ ను గత కొంత కాలం క్రితం డైరెక్టర్‌గా నియామకం చేశారు. ఈ తరుణంలో మంగళవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం బుధవారం గ్రామం లో ఆయనకు ప్రజలు, పార్టీ నాయకులు అభినందన సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కోన రఘుపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం హుస్సేన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాజీ, మునీర్, అజీమ్, ప్రసాద్, శ్రీను, నాయకులు పాల్గొన్నారు.



బహుమతులు అందిస్తున్న బ్యాంక్ అధికారులు

బ్యాంక్ రుణాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-పిట్లలవాని పాలెం

బ్యాంక్ రుణాలను ప్రజలు వినియోగించుకోవాలని తెనాలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ప్రసాద్ అన్నారు. పిట్లలవానిపాలెం మండలం ఖాజీపాలెం గ్రామంలో స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి రైతులకు, డ్వాక్రా మహిళలకు, ఖాతాదారులకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెనాలి రీజనల్ మేనేజర్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, బ్యాంక్ మేనేజర్ ఆచార్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ బ్యాంకింగ్ త్వరితగతిన అందించి గ్రామ అభివృద్ధికి పాటు పడాలని కోరారు. బ్యాంక్‌లోని పథకాలను, రుణ సౌకర్యాలను ప్రజలకు వివరించారు. అనంతరం మండలంలోని స్వయం సహాయక సంఘాల యానిమేటర్లు బ్యాంక్‌కు అందించిన సేవలకు గుర్తింపుగా బహుమతి ప్రదానం చేశారు. ముందుగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా ఖాతాదారులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఎం.ఎం భాస్కరరావు, ఎస్‌బిఐ ఫీల్డ్ ఆఫీసర్ రామకృష్ణ నాయక్, ప్రసన్న రాజు, దేవేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి సహకరించాలి: చైర్‌పర్సన్

ప్రజాశక్తి-అద్దంకి


మాట్లాడుతున్న చైర్ పర్సన్ ఎల్ ఎస్తేరమ్మ

పట్టణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఉందని చైర్ పర్సన్ ఎస్తేరమ్మ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపాలిటీ సాధారణ సమావేశం చైర్పర్సన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాదాపుగా 60 అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. అనంతరం ఆమోదం పొందాయి. వైసిపి టిడిపి కౌన్సిలర్లతో పాటుగా కో-ఆప్షన్ సభ్యులు కూడా ఈ సాధారణ సమావేశానికి హాజరయ్యారు. గతానికి భిన్నంగా ఈ సమావేశం అత్యంత ప్రశాంతంగా అరగంటలోపే సమావేశం ముగిసింది. మున్సిపాలిటీ నూతన భవనాన్ని పాత తహశీల్దారు కార్యాలయం వద్ద నిర్మించేందుకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవికుమార్, నగర పంచాయతీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో 13 అంశాలు ఆమోదం

ప్రజాశక్తి-రేపల్లె


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ

రేపల్లె పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలో పొందుపరిచిన 13 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశానికి మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వివిధ వార్డుల్లో జరుగుతున్న చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి సమావేశంలో చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారధి మేనేజర్ శేఖర్‌బాబు ఏఈ శ్రీకాంత్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ్ గుప్త, అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డిపిఎంఒ

ప్రజాశక్తి-వేటపాలెం: మండల పరిధిలోని పందిళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్లానింగ్, మానిటరింగ్ ఆఫీసర్ రోహిణి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, మాతా శిశు సంరక్షణ కేసులు వివరాలు పరిశీలిం చారు. ఎనీమియా, ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లానింగ్ కార్యక్రమాలను పరిశీలించారు. పరిశీలించిన కార్యక్రమాలను, కంప్యూటరీకరణను పూర్తి స్థాయిలో తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆఫీసర్ రోహిణి వెంట జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రేమపావని ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సిహెచ్ సురేంద్రబాబు, సూపర్‌వైజర్లు జె సుధాకర్, ఎన్ సలోమి, ఫార్మసిస్ట్ వి భాస్కరరావు పాల్గొన్నారు.

వాగుకు గండి.. పొంగితే అంతేనండి

పంటలు దెబ్బ తింటాయని రైతుల ఆందోళన ● నీటి పారుదలకు పెద్ద అడ్డంకిగా మారిన తుమ్మచెట్లు

ప్రజాశక్తి-పర్చూరు

నెల రోజుల క్రితం కురిసిన వరుస వర్షాలకు పర్చూరు వాగు తీవ్రంగా ప్రవహించటంతో పర్చూరు పరిసరాల్లో అనేక చోట్ల గండ్లుపడ్డాయి. వరద నీరు పొలాలను ముంచెత్తటంతో పాటు వీరన్నపాలెం, కొమర్నేనివారిపాలెం, పోతుకట్ల తదితర గ్రామాలను చుట్టుముట్టింది. అప్పట్లో పైర్లు వేయకపోవటంతో రైతులకు పెద్దనష్టం జరగలేదు. రెండు వారాలుగా రబీలో పైర్ల సాగు ఊపందుకుంది. దాదాపు 75 శాతం భూముల్లో మొక్కజొన్న, మిరప, పొగాకు, తదితర పైర్లు వేశారు. గండ్లు పడి దాదాపు నెలరోజులు గడుస్తున్నప్పటికీ మరమ్మతులు చేసేందుకు డ్రైనేజీ శాఖ అధికారులు చర్యలు తీసుకోలేదు. అల్పపీడన ప్రభావాలతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తుండటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ప్రస్తుతం వాగు ఉధృతంగా ప్రవహిస్తే గండ్లు పడిన ప్రాంతాల నుంచి వరదనీరు


ఉప్పుటూరు-పర్చూరు వద్ద వాగుకు పడిన గండి

పొలాలను ముంచెత్తే ప్రమాదం పొంచి ఉంది. ఉప్పుటూరు కాలనీ వద్ద గండి పడినా పూడ్చకపోవటంతో వాగు నీటి ప్రవాహం పెరిగితే కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. పర్చూరు, ఉప్పుటూరు, నాగులపాలెం పొలిమేరల్లోని పుట్ట దగ్గరలో పడిన గండి వద్ద మలుపు ఉన్నందున మరోసారి వాగు పొంగితే కట్టలు తెగటంతోపాటు దగ్గరలో ఉన్న పొలాలు కోతకు గురయ్యే ప్రమాదం ఉంది. పర్చూరు-కారంచేడుల మధ్య మరో నాలుగు చోట్ల గండ్లు పడ్డాయి. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు లేవని రైతులు వాపోతున్నారు. మిరప మొక్కలు నాటేందుకు ఎకరాకు రూ.30 వేలు, కౌలు రూ.20 నుంచి రూ.25 వేలు పొగాకు వేసేందుకు రూ.30 నుంచి రూ.35 వేలు పెట్టుబడి పెట్టారు. ఎరువులు, దుక్కులు దున్నటం తదితర ఖర్చులు వీటికి అదనం. ప్రస్తుతం వాగు పొంగితే కోలుకోలేకుండా నష్టపోతామని ఆందోళనకు గురవుతున్నారు. ఇదే జరిగితే వేల ఎకరాల్లో పైర్లు దెబ్బతినటమే కాకుండా గ్రామాలు వరద ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. ఏపుగా పెరిగిన అడవి తుమ్మ చెట్లు నీటి పారుదలకు ఆటంకం కలిగిస్తుండటం రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. తక్షణమే అధికారులు స్పందించి గండ్లు పూడ్చి అడవితుమ్మ చెట్లను తొలగించాలని రైతులు వేడుకుంటున్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

వలపర్ల వాసుల ఆందోళన బాట

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు బత్తుల హనుమంతరావు డిమాండ్ చేశారు. బుధవారం మార్టూరు ఎడిఎ కార్యాలయం వద్ద మండల పరిధిలోని వలపర్ల గ్రామ విద్యుత్ వినియోగదారులు తమ గ్రామంలోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ ధర్నాకు దిగారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ.. వలపర్లలో ప్రజలకు వస్తున్న కరెంటు బిల్లులు చూసి సామాన్యులు షాక్‌కు గురవుతున్నారని పేర్కొన్నారు. కొన్నేళ్లుగా గ్రామంలో మీటర్లకు రీడింగ్ సరిగా తీయకపోవడం, విద్యుత్ బిల్లులు పెద్ద మొత్తంలో రావడం, కరెంటు బిల్లులు చెల్లిస్తామని నగదు వసూలు చేసిన కొంతమంది సిబ్బంది సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఒకేసారి పెద్దమొత్తంలో అరియర్స్ రావడం వంటి సమస్యలను పరిష్కరించాలంటూ


విద్యుత్ శాఖ డిఇఇ గురవయ్యతో మాట్లాడుతున్న నాయకులు

ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఎటువంటి చర్యలూ తీసుకోకపోవడం దారుణమని అన్నారు. వలపర్ల హైస్కూల్ సమీపంలో కుట్టు మిషన్‌తో బట్టలు కుట్టుకుంటూ చిన్న ఇంట్లో నివాసముంటున్న మహ్మద్ షరీఫ్ అనే సాధారణ వ్యక్తికి ఒక్కసారిగా రూ.83,105 కరెంటు బిల్లు రావడంతో ఆయనకు గుండె ఆగినంత పనయ్యిందని పేర్కొన్నారు. ఎవరికి చెప్పుకుంటే తన సమస్య పరిష్కారమవుతుందో తెలియక అంత బిల్లు చెల్లించలేక భయాందోళనకు గురవుతున్నాడని అన్నారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ లైన్‌మెన్ విధుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్లే వలపర్ల గ్రామంలో ఈ సమస్యలు ఎదురవుతున్నాయని, వెంటనే సదరు అసిస్టెంట్ లైన్‌మెన్‌ని వలపర్ల గ్రామ విధుల నుంచి తప్పించి వేరొకరికి బాధ్యతలు అప్పగించాలని బత్తుల హనుమంతరావు డిమాండ్ చేశారు. అనంతరం డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగారావు గురవయ్యకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.

వెంటనే పరిష్కరిస్తాం: ఎన్ గురవయ్య, డిప్యూటీ ఈఈ

వలపర్ల గ్రామంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారంలో చర్యలు తీసుకుంటాము. పాత మీటర్లను తొలగించి వాటి స్థానంలో కొత్త డిజిటల్ మీటర్లను ఏర్పాటు చేస్తాము. విద్యుత్ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన పనిలేదు.

ఆ కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టండి

షాపుల లీజు ఖరారులో రెవెన్యూ శాఖ నిర్లక్ష్యం: చీరాల మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, చీరాల

చీరాల పురపాలక సంఘ పరిధిలో పలురకాల నిధులతో చేపడుతున్న పనుల కోసం టెండర్లు వేసి ఖరారయ్యాక పనులు చేపట్టకుండా తిరిగి వేరే పనుల కోసం టెండర్లు దాఖలు చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. వారు మళ్లీ టెండర్లు వేయకుండా మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం బుధవారం చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. నూతన కౌన్సిల్ ఏర్పాటు అయినప్పటి నుంచి పలువురు కాంట్రాక్టర్లు డజన్ల కొద్దీ టెండర్లు వేస్తున్నారని, ఆ పనులు ప్రారంభించకుండా పక్కనపెట్టి తిరిగి వేరే పనుల కోసం టెండర్లు వేస్తున్నారని కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు, కీర్తి వెంకట్రావ్ తదితరులు కౌన్సిల్ దృష్టికి తెచ్చారు. కౌన్సిలర్ల అభిప్రాయాల మేరకు దుడ్డు దేవదానం అనే కాంట్రాక్టర్ వేసిన టెండర్లను రద్దు చేశారు. పట్టణంలోని ఎన్ఆర్ అండ్ పిఎం కాంప్లెక్స్‌లో షాపుల లీజు ఖరారు విషయమై రెవెన్యూ అధికార సిబ్బంది చేస్తున్న తాత్సారం పట్ల మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్నేళ్ళుగా మూడు షాపు రూములను ఒకటిగా చేసి అతి తక్కువ అద్దె చెల్లింపులు జరుగుతున్న అంశం వెలుగు చూసింది. పక్క ఒక షాపు వారు రూ.15,104 వేలు లీజు చెల్లిస్తుంటే, మూడు షాపులు కలిసి ఉన్నవారు రూ.3000 చెల్లించడం పట్ల కౌన్సిల్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. రూ.15 వేలు చెల్లిస్తేనే షాపు ఇవ్వాలని, లేనట్లయితే లీజు రద్దు చేయాలని నిర్ణయించారు.


చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

వైసిపి కార్యాలయం అద్దె బకాయి రూ.2 లక్షల 38 వేలు

మున్సిపల్ షాపుల అద్దె బకాయి గురించి రెవెన్యూ అధికార సిబ్బంది పట్టించుకోకపోవడం పట్ల కౌన్సిల్ సభ్యులు ఆక్షేపణ వ్యక్తం చేశారు. షాపు రూముల అద్దె బకాయిలు లక్షల్లో ఉన్నా పట్టనట్లు ఉండటాన్ని తప్పుపట్టారు. పట్టణంలోని ఎన్ఆర్ అండ్ పిఎం కాంప్లెక్స్‌లో ఉన్న వైసిపి కార్యాలయం అద్దె బకాయి రూ.2 లక్షల 38 వేలు ఉంది. మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు చెందిన వైసిపి వర్గీయులు ఈ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. పి జ్యోతి పేరుతో లీజులో ఉంది. వారి నుంచి అద్దె బకాయిలు వసూలు చేయడం అనేది లేదు. ఈ కాంప్లెక్సు లోనే పైభాగంలో నవ్య కేబుల్ కార్యాలయం ఉంది. సిహెచ్ పెద్దబ్బాయి నాయుడు పేరుతో లీజులో ఉంది. దీనికి సంబంధించి కింద భాగంలో 13 షాపుల ద్వారా నెలకు రూ.91,690 మున్సిపాలిటీకి అద్దె ద్వారా వస్తుంది. ఈ 13 షాపులపైన ఉన్న షాపులన్నింటిని కలిపి నవ్య కేబుల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అద్దె మాత్రం రూ.34,360 మాత్రమే వస్తోంది. ఏళ్ల క్రితం జరిగిన వేలంలో రెవెన్యూ వారి నిర్వాకం కారణంగా రావలసిన అద్దెలో సగం కూడా రాని దుస్థితి. ఇక్కడే జగన్మోహనరావు అనే లీజుదారుడు ఒక షాపుకు రూ.55,380 అద్దె చెల్లించాలి. ప్రకాష్‌బాబు అనే లీజుదారుడు రూ.96 వేలు అద్దె చెల్లించాలి. ఇలా షాపుల లీజుదారులు లక్షల్లో బకాయిలు ఉన్న వైనం కౌన్సిల్ సమావేశంలో వెలుగులోకొచ్చింది. అద్దె బకాయిలు వెంటనే వసూలు చేయాలని, పట్టణంలో ఉన్న అన్ని మున్సిపల్ షాపుల లీజులు, అద్దెల విషయమై నివేదిక తయారు చేసి ఇవ్వాలని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని సురేష్‌మహల్ ఎదురుగా ఉన్న పాత మీ సేవా కేంద్రంలో జగనన్న మహిళా మార్టు ఏర్పాటుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పట్టణంలోని వార్డుల్లో జరుగుతున్న శంకుస్థాపనల్లో ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల కౌన్సిలర్ సాపిశెట్టి సురేష్ అభ్యంతరం తెలిపారు. ఈ విషయమై అధికార పార్టీ కౌన్సిలర్లు బత్తుల అనీల్ కుమార్, మించాల సాంబశివరావు ప్రతిపక్ష కౌన్సిలర్ సురేష్ మధ్య వాగ్వాదం జరిగింది. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ పి ఏసయ్య, టిపివో రామకృష్ణ, మేనేజర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆర్‌వో శ్యామలా కుమారి, మున్సిపల్ ఎఇలు రవికుమార్, శైలజ, గీతాశ్రీ, అకౌంటెంట్ రేఖ, సిఎమ్ఎమ్ రాణి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులకు మూడు సెంట్ల ఇంటి స్థలమివ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-పామూరు

అర్హులైన పేదలందరికీ మూడు సెంట్లకు తగ్గకుండా ఇంటి స్థలం ఇచ్చి, పక్కా గృహాల నిర్మాణానికి ఆరులక్షలు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. మండల పరిధిలోని గుమ్మనంపాడు వద్ద నున్న జగనన్న కాలనీలో వ్యవసాయకార్మిక సంఘం బందం బుధవారం పర్యటించింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆంజనేయులు మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు వ్యవసాయ కార్మిక సంఘాలు, అనేక ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీలు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అనేక ఉద్యమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం పేదల్లో ఆకాంక్ష, ఆందోళన పెరుగుతున్న క్రమంలో వైసిపి తాము అధికారంలోకి వస్తే పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, పక్కా గహాలు నిర్మిస్తామని చెప్పి నవరత్నాలు పథకాన్ని ప్రకటించినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత వైసిపి ప్రభుత్వం 2020 డిసెంబర్‌లో రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, జగనన్న కాలనీలు నిర్మిస్తామని ప్రకటించినట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లాలోని గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాల కోసం 1,279 లేఅవుట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1,30,504 మంది ఇళ్ల స్థలాలకు అర్హులని ప్రభుత్వం ప్రకటించినట్లు పేర్కొన్నారు. కోర్టు కేసులు, ఇతర కారణాల కారణంగా 525 లేఅవుట్లలోని 62,759 ప్లాట్లు సస్పెన్షన్‌లో పడ్డాయని తెలిపారు. 754 లేఅవుట్ల పరిధిలో 67,745 మందికి ప్రొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేసినటు తెలిపారు. నేటికీ అత్యధిక శాతం కాలనీలకు ప్రజలు వెళ్లడానికి సిద్ధంగా లేరని తెలిపారు. అందుకు ప్రధాన కారణం అవి నివాస యోగ్యంగా లేకపోవడమేని తెలిపారు. జిల్లాలో 95,891 పక్కా గృహాలు మంజూరు కాగా 16,819 గృహాలకు వివిధ కారణాలతో అనుమతులు రాలేదని తెలిపారు.ప్రభుత్వం 17,573 మందికి గృహ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అయితే గృహ నిర్మాణం వ్యయం పెరగడంతో ఇళ్లు నిర్మించుకొనేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదని తెలిపారు. 53,442 గృహాలు బేస్ మట్టం దశలోనే నిలిచిపోయినట్లు తెలిపారు. కేవలం 3,500 గృహ నిర్మాణాలు మాత్రమే పూర్తి అయినట్లుగా ప్రభుత్వం చెబుతుందని తెలిపారు. గుమ్మలంపాడులో సుమారు 1200 మందికి ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు మంజూరు కాగా 15 తప్ప తప్ప మిగిలిన వారు ఇంటి నిర్మాణానికి సిద్ధంగా లేరని తెలిపారు. గృహ నిర్మాణానికి ప్రభుత్వం కేవలం 1.80 మాత్రమే కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఆ నగదు కనీసం బేస్ నిర్మాణానికి కూడా చాలదన్నారు. ఇసుక బంగారం మాదిరిగా మారిందని తెలిపారు. సిమెంట్, ఇనుము, మొదలైన ఇంటి నిర్మాణ వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఒక్కొక్క గృహ నిర్మాణానికి రూ.6 లక్షలు మంజూరు చేయాలన్నారు. ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బి.నాగేశ్వరరావు, వై.వీరనారాయణ ప్రజాసంఘాల నాయకుడు షేక్ అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు



గృహ నిర్మాణాలను పరిశీలిస్తున్న వ్య.కా.సం నాయకులు


ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న నాయకులు

ప్రజా సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గిద్దలూరు

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని ఎబిఎం పాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగనమోహన్ రెడ్డి పార్టీలు, కుల మతాలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకం అందిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తొలుత ఎమ్మెల్యేను, ప్రజాప్రతినిధులను స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్లు ఆర్‌డి. రామకష్ణ, కాతా దీపికా, కో ఆప్షన్ మెంబర్ షేక్ మస్తాన్ వలి, మాజీ ఎంపిపి కడప వంశీధర్ రెడ్డి, వైసిపి నాయకులు బత్తెం ఓబుల రావు, కౌన్సిలర్లు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, సర్పంచులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం : ఎంపిపి

చీమకుర్తి : గ్రామాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిధిలోని గోనుగుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయ,రైతు భరోసా కేంద్రం,హెల్త్ సెంటర్, బిఎంసి కేంద్రం భవన పనుల బుధవారం పరిశీలించారు. అనంతరం రూ.9 లక్షలతో నిర్మిస్తునర్న చింతలవాగు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, సర్పంచి సాధు వెంకటరత్నం మోహనరావు, పంచాయతీరాజ్ ఎఇ వీరాంజనేయులు, వైసిపి నాయకులు భాస్కరరెడ్డి,ఉప్పలపాటి వెంకట రావు, కందిమళ్ల శేషయ్య, పాపారావు పాల్గొన్నారు.

'జంకె'కు అభినందనలు

పెద్దదోర్నాల : వైసిపి జిల్లా అధ్యక్షుడు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని పెద్దదోర్నాల సర్పంచి చిత్తూరి హారిక, ఎంపిపి గుమ్మా పద్మజా యెల్లేష్ యాదవ్, వైసిపి నాయకులు సన్నిధి కిశోర్‌కిరణ్‌కుమార్, ఒంటేరు నాగేశ్వరరావు, కరుణాకర్, నాగరాజు, ఇజ్రాయేలు బుధవారం మార్కాపురంలోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపారు. **పొదిలి:** వైసిపి జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని పలువురు బుధవారం మర్యాద పూర్వకం కలిసి పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. జంకెను కలిసిన వారిలో ఆర్‌ఎంపి వైద్యులు సంఘం మాజీ అధ్యక్షుడు యర్రం వెంకట రెడ్డి, పొతవరం నాయకులు బోనం పిచ్చిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

చీమకుర్తి : నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తూ మరణించిన ఐదుగురి కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబానికి రూ.2లక్షల చొప్పున మంజూరు కోసం ప్రతిపాదనలను మున్సిపల్ కౌన్సిల్ ఆమోదించింది. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చల్లా అంకులు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో రూ.కోటి రూపాయలతో చేపట్టే 46 అంశాల అభివృద్ధి పనుల ప్రతిపాదనలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు బాపతు వెంకటరెడ్డి, ఎన్.మాణిక్యం, కమిషనర్ ఎస్‌కె. ఫజులుల్లా, కౌన్సిలర్లు భీమన వెంకటరావు, ఆముదాలపల్లి ప్రమీల, శేషాద్రి, తప్పెట బాబూరావు, కోఆప్షన్ సభ్యులు యస్‌దాని, ఖాజా, గంగయ్య, గొల్లపూడి రమాదేవి పాల్గొన్నారు.


పోలీస్ స్టేషన్ వద్ద నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల అరెస్టు దారుణం

ప్రజాశక్తి-పొదిలి

ఉపాధ్యాయులు తమకు రావాల్సిన బకాయిలు అడిగితే నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని సిపిఎస్ జిల్లా కన్వీనర్ అబ్దుల్ హై తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విజయవాడ ధర్నా చౌక్ అలంకార్ సెంటర్లో ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న యుటిఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఒవి. వీరారెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ షేక్ అబ్దుల్ హై, జిల్లా కార్యదర్శి, పి.బాల వెంకటేశ్వర్లు పొదిలి మండల ప్రధాన కార్యదర్శి ఎం.నాగార్జున ఏడుకొండలు, రవీంద్రను పోలీసులు అరెస్టు చేసి విజయవాడలోని సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించారు. ఈ సందర్భంగా సిపిఎస్ జిల్లా కన్వీనర్ అబ్దుల్ హై మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహిస్తే నోటీసులు ఇచ్చి అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రక్షణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భారతదేశంలో ఎయిడ్స్ నివారణలో యువత యెక్క పాత్ర అనే అంశంపై విద్యార్థులకు బుధవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్టు మేనేజర్ రాము మాట్లాడుతూ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు గురువారం బహుతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, పిహెచ్‌సి కౌన్సిలర్ ప్రసాద్, రక్షణ సంస్థ సభ్యులు నాగమణి, హైమావతి, రామకోటయ్య పాల్గొన్నారు. **పొదిలి :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొన గ్రాండ్ సంస్థ, వివేకానంద జూనియర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశంలో ఎయిడ్స్ నివారణలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎంవికె. కుమార్, గ్రాండ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ టి.కోటేశ్వర రావు, ఒఆర్‌డబ్ల్యు ఆర్.లింగయ్య, యిఎస్.రమణయ్య, ఎఎన్‌ఎం శ్రావణి, ప్రసాద్, ఐసిటిసి కౌన్సిలర్ సి.హెచ్. హనుమంతరావు పాల్గొన్నారు.

నేడు మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతి

ఒంగోలు కలెక్టరేట్ : ఒంగోలు పార్లమెంట్ మాజీ సభ్యులు స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి 27వ వర్ధంతి గురువారం జరగనుంది. ఈ సందర్భంగా పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సంస్మరణ సభ, అన్నదానం నిర్వహిం చనున్నారు. మాగుంట సుబ్బరామరెడ్డి వర్ధంతి సందర్భంగా రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో సుబ్బరామరెడ్డి చిత్రపటానికి ఒంగోలు ఎంపీ మాగుంట, ఆయన కుటుంబ సభ్యులు పూల మాలలు వేసి నివాళు లర్పించనున్నారు. అదేవిధంగా నగరంలోని హోటల్ అభిలాష్ సెంటర్, అద్దంకి బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్డులోని సుబ్బరామరెడ్డి విగ్రహాలకు నివాళులర్పించనున్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ మాగుంట

మాగుంట సుబ్బరామరెడ్డి సంస్మరణ సభ, అన్నదాన కార్యక్రమ ఏర్పాట్లను ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ వెంకయ్య, మాగుంట రాఘవరెడ్డి ఎఎంసి మాజీ చైర్మన్ అయినాబత్తిని ఘనశ్యామ్, తాతా ప్రసాద్, కుప్పా రంగనాయకులు, గొర్రెపాటి శ్రీనివాసరావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి

ప్రజలకు సమాధానం చెప్పకపోతున్నాం

మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆవేదన

ప్రజాశక్తి-కనిగిరి

సమస్యలపై ప్రజలు నిలదీస్తున్నారని, వారికి సమాధానం చెప్పలేక పోతున్నామని పలువురు కౌన్సిలర్లు తమ ఆవేదన వెలిచ్చారు. చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు 50 అంశాలతో కూడిన అజెండాను చదివి వినిపించారు. చప్పట్లతో అజెండాను ఆమోదించినట్లు తెలపాలని కోరగా కౌన్సిల్ సభ్యులు ఒకరి మొకం ఒకరు చూసుకుంటూ మిన్నకుండిపోయారు. కొంతమంది చప్పట్లు కొట్టి ఆమోదాన్ని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనులు నీటికి కటకటలాడుతున్నారని తెలిపారు. కౌన్సిలర్ దేవకి రాజీవ్ మాట్లాడుతూ తమ వార్డులోని డీప్ బోరు మరమ్మతులకు గురైనట్లు తెలిపారు. 20 రోజులుగా చివాలయంలో చెప్పినా ఇంతవరకు పట్టించుకోలేదని తెలిపారు. ఈ పాటికే మూడు నాలుగుసార్లు కుక్కలను పట్టే కార్యక్రమం చేపట్టినప్పటికీ వార్డులలో కుక్కలు ఎప్పటిలాగే సంచరిస్తున్నాయని తెలిపారు. ఆవుల వలన ట్రాఫిక్,పారిశుధ్య సమస్య తలెత్తుతుందని తెలిపారు. వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ 18వ వార్డు పేరుకే ఆదర్శవార్డుగా ఉందని ప్రజలకు పన్నుల భారం తప్ప ప్రజలకు ఎలాంటి సేవలు అందటం లేదని తెలిపారు. ప్లాస్టిక్ నిషేధం అమలుపై పురోగతి లేదని తెలిపారు. దీంతో పశువులు, ప్రజలు ,పర్యావరణానికి నష్టం కలుగుతుందని ఆవేదన వెలిబుచ్చారు. కో ఆప్షన్ మెంబర్ చింతం శ్రీను అభివృద్ధి పనుల కేటాయింపులో తనకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ నారాయణరావు,శానిటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్


మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్మన్ శాంతి

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

నగరంలోని 42వ డివిజన్ దామచర్ల కాలనీలో నగరపాలక సంస్థ నిధులు రూ.7.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న క్వారీ రబ్బీస్ రోడ్డుకు మేయర్ గంగాడ సుజాత బుధవారం శంకుస్థాపన చేశారు. కొబ్బరి కాయ కొట్టి రోడ్డు ఏర్పాటు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నూకతోటి మస్తానమ్మ, కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె మాల్యాద్రి, సంతనూతలపాడు జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, వైసిపి నాయకులు దుంపా చెంచిరెడ్డి, కండె రమణాయాదవ్, నూకతోటి ఈశ్వర్, తేళ్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.



డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరపాలక సంస్థలో చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన క్యాబ్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఆటో డ్రైవర్లకు నెలకు కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని, ఇపిఎఫ్, ఇఎస్‌ఐ సౌకర్యం కల్పించాలని, డ్రైవర్లపై అదనపు పనిభారాన్ని తగ్గించాలని, ఎజెన్సీతో డ్రైవర్లకు కుదిరిన ఒప్పందాలన్నింటిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో యూనియన్ నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు, సముద్రాల వెంకటేశ్వర్లు, రాజేష్, తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

టిడిపి నాయకుల సమావేశం

ప్రజాశక్తి-పామూరు

స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పామూరు పట్టణ బూతు లెవెల్ కమిటీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇన్‌ఛార్జిల సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్‌పిటిసి బొల్లా మాల్యాద్రి చౌదరి హాజరై మాట్లాడారు. ప్రతి బూత్‌లెవెల్ కమిటీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం త్వరగా పూర్తిచేయాలని సూచించారు. రానున్న రోజులలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అర్సుమల్లి ప్రభాకర్, గుంటుపల్లి శ్రీనివాసులు, పామూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు షేక్ కాజా రహమతుల్లా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు డోలా శేషాద్రి తెలుగు యువత మండల అధ్యక్షుడు ఉప్పలపాటి హరిబాబు, షేక్ గౌస్ బాషా మాజీ ఎంపిటిసి కోటిరెడ్డి యారవ ప్రసాద్ రెడ్డి మరియు క్లస్టర్ ఇన్‌ఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చైతన్య వంతులు కావాలి

ప్రజాశక్తి- మద్దిపాడు

మహిళలు అన్ని రంగాలలో చైతన్యవంతులు కావాలని ఎస్‌ఎన్‌పాడు ఏరియా కోఆర్డినేటర్ ఎ.విజయమ్మ పిలుపునిచ్చారు.స్థానిక వైఎస్‌ఆర్ వెలుగు పథం కార్యాలయంలో మండల మహాసభ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయమ్మ మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు, హింసలు పెరిగిపోతున్నాయని తెలిపారు. వాటిని అరికట్టాలంటే మహిళలు చైతన్యవంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమం ఎపిఎం డి. నరేంద్ర కుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.మాధవి, కార్యదర్శి పద్మావతి, ఉపకార్యదర్శి మేరి, వెలుగు సిసిలు మోహన్‌రావు, మూర్తి, స్వర్ణలత, అరుణ, శకుంతల, ప్రేమానందం, కోశాధికారి వెంకటరత్నం పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-మద్దిపాడు

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఈనెల 8,9,10 తేదీల్లో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని గుళ్ళాపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘం జెండాను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ రెక్కల కష్టం పై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కార్మికులకు భూమి, ఉపాధి, కనీస వేతనాలు, సామాజిక న్యాయం లభించాలనే లక్ష్యంతో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించబడినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 80 లక్షలమంది సభ్యత్వంతో కష్టజీవుల హక్కుల కోసం, చట్టాల సాధన కోసం సమరశీలంగా పోరాడుతుందని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘాలు నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా పేదలు అనేక చట్టాలు, హక్కులు, సంక్షేమ పథకాలు సాధించుకున్నారని వివరించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం కూడా పోరాటాల ఫలితమేనని వారు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అసైన్డ్ భూములను అన్యాక్రాంతం చేసుకున్న వాళ్లకి అనుకూలంగా మలిచే చట్టాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని, దీంతో పేదలకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దార్ల వెంకటేశ్వర్లు, కె.అనంతలక్ష్మి, ఎ.సాయి కుమార్, కొప్పోలు సరళ, మునగా చెన్నమ్మ, కన్నదారి అంకమ్మరావు పాల్గొన్నారు. **హనుమంతునిపాడు :** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో ఈనెల 8 ,9 ,10 తేదీల్లో నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ హనుమంతునిపాడులో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలకు సాగు భూమి, ఇళ్ల స్థలాలు, ఉపాధి కోసం వ్యవసాయం పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పోతురాజు మంగయ్య, మండల కమిటీ నాయకులు గురునాథం, రాములు, అంద్రా కనకరాజు, కత్తి మత్తయ్య, కెవిపిఎస్ నాయకులు కత్తి ఏబు, ఏసోబు, గ్రామీణ వైద్యుల సంఘం నాయకుడు ఆంద్రా వినయ్, టైలర్స్ యూనియన్ నాయకుడు నారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని కారుమానుపల్లి గ్రామంలో జలజీవన్ మిషన్ ప్రాజెక్టు క్రింద ఓవర్‌హెడ్ ట్యాంక్ నిర్మాణానికి రూ.17.59 లక్షల పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. మీర్జాపేట గ్రామంలో జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులో భాగంగా ఇంటింటికీ కులాయిలతో నీరు అందించేందుకు రూ.18.87 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మీర్జాపేట గ్రామంలో శాసనసభ్యుడు కుందురు నాగార్జునరెడ్డి గత నెలలో పర్యటించిన క్రమంలో ప్రజలు అడిగిన సీసీ రోడ్డు మరియు కల్వర్ట్ రూ.12.50 లక్షలతో నిర్మించనున్న పనులకు శంకుస్థాపన చేశారు. నాడు నేడు 2వ విడతలో భాగంగా మీర్జాపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం మరియు ఆడిటోరియం నిర్మాణం పనులకు రూ. కోటిలతో శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జడ్‌పిటిసి వెన్నా ఇందిరా, మండల పార్టీ అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యుడు పార్వతి రమేష్‌రెడ్డి, సర్పంచి కాశయ్య, వైసిపి సీనియర్ నాయకులు వెలిగొండారెడ్డి, శేషయ్య, గొల్లపల్లి సర్పంచి రామిరెడ్డి, కేతగుడిపి సర్పంచి డి.పెద్దమస్తాన్, కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌అలీ, తర్లుపాడు వైస్ సర్పంచి వెన్నా సత్యనారాయణరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ కుందురు సత్యనారాయణరెడ్డి, కలుజువ్వలపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు మందా కొండారెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ భాస్కర్‌రెడ్డి, తర్లుపాడు నాయకుడు ఎబినేజర్ పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

సచివాలయ ప్రారంభం

తర్లుపాడు మండలంలో సీతానాగులవరం గ్రామంలో సర్పంచ్ తాటికొండా ఆంజనేయులు అధ్యక్షతన శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి నూతన సచివాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, జడ్‌పిటిసి వెన్నా ఇందిరా, ఎంపీటీసి అంకమ్మ, ఎంపీడీఓ ఎస్.నరసింహులు, డిటి శ్రీనివాసులు, వైసీపీ మండల నాయకులు దేవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మురారి వెంకటేశ్వర్లు, దూదేకుల మస్తాన్, కుందురు శ్రీకాంత్‌రెడ్డి, మంద కొండారెడ్డి, రసూల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతులను తెలపాలి: ఎడిఎ

ప్రజాశక్తి-అద్దంకి

పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు తెలియజేయాలని అద్దంకి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుడు కె ధనరాజ్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులపై గ్రామ వ్యవసాయ సహాయకులకు డివిజనల్ స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విత్తనం నాటే ముందు విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. వరి, మొక్కజొన్న, అపరాల పంటలలో యాజమాన్య పద్ధతులు తెలియజేశారు. కార్యక్రమంలోవిత్తన ధ్రువీకరణ అధికారి వెంకటరావు, వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ ,కొరిశపాడు వ్యవసాయాధికారి పి శ్రీనివాసరావు ఏఈఓలు కోటేశ్వరరావు, రిబ్కా, హరిత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎడిఎ

గ్రామాభివృద్ధికి కృషి : ఎంపిపి

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా నడుంబించాలని ఎంపిపి బి. విజయ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి గ్రామాల అభివద్ధికి తోడ్పాటును అందిం చాలన్నారు. ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ ప్రసాద్ . వైసిపి మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, పశువైద్యాధికారి ప్రతాపరెడ్డి, ఎఒ పావని, హౌసింగ్ ఎఒ శ్రావ్య , పిఆర్ ఎఒ రవిబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఒ వాలి బాబు, ఎంఇఒ సనత్ కుమార్, రెవెన్యూ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ బత్తుల శ్రీనివాసరావు, వైద్యాధికారులు సుమన్ కుమార్, డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

వరమ్మకు టిడిపి నాయకుల నివాళి

ప్రజాశక్తి -సంతనూతల పాడు రూరల్

సంతనూతలపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మందాడి సుబ్రహ్మణ్యం తల్లి మందాడి వరమ్మ బుధవారం గుండెపోటుతో మృతచెందాడు. ఆమె మృతదేహాన్ని టిడిపి మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు , మాజీ అధ్యక్షుడు చెరుకూరు శ్రీనివాసరావు , మాజీ జడ్‌పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, టిఎంటియుసి మండల అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మగ్బుల్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

పొరపాట్లు జరగనీయొద్దు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టి.డి.ఎస్. (టాక్స్ డిడక్టెడ్ ఎట్ పోర్స్) మదింపు, మినహాయింపు విషయాలలో ఎలాం టి పొరపాట్లు జరుగకుండా చూసుకోవా లని ఆదాయ పన్ను శాఖ విజయవాడ రీజియన్ డిప్యూటీ కమిషనర్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో బుధవారం అన్ని ప్రభుత్వ శాఖల డి.డి.ఓలతో (డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్లు) ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, ఆదాయ పన్ను శాఖ అధికారి జగదీష్ పాల్గొన్నారు.**బాపట్ల జిల్లా:** జిల్లా అధి కారులు తప్పనిసరిగా ఆదాయ పన్ను టి.డి.ఎస్ క్లెయిమ్ చేయా లని ఆదాయ పన్ను శాఖ ఉప కమిషనర్ పి ప్రేమ్‌కుమార్ చెప్పారు. బుధవారం బాపట్ల కలెక్టరేట్ లో ఆదాయ పన్ను శాఖ అధికారులు టి.డి.ఎస్‌పై జిల్లా అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విజయవాడ ఆదాయ పన్ను శాఖ టి.డి.ఎస్ కమిషనర్ మేఘన చౌదరి, అదనపు కమిషనర్ కె.శ్రీనివాసులు, బాపట్ల జిల్లా ట్రెజరి అధికారి కామేశ్వరి, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి అనూరాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విఆర్‌ఒ సుబ్బారావు

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల పరిధిలోని అల్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 131 వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. .ఈ సందర్భంగా విఆర్‌ఒ సుబ్బారావు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు. ఎస్‌సి,ఎస్‌టి, బిసి మైనార్టీలకు చదువుకునేందుకు అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ఎంపిటిసి శాంతారావు, విఆర్‌ఒ నరేంద్ర, సూదలగుంట సురేష్ , దాసరి పోలయ్య పాల్గొన్నారు

అధికారులు తీరు మార్చుకోవాలి

మండల పరిషత్ సమావేశంలో చిన్న మల్లవరం సర్పంచి వీరయ్య

ప్రజాశక్తి-పంగులూరు

ఒక ట్రాన్స్‌ఫారం, 20 స్తంభాల కోసం మూడున్నరేళ్ళుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదని చిన్న మల్లవరం సర్పంచి చిలుకూరి వీరయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తమ గ్రామంలో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో అధికారులను నిలదీస్తానని పేర్కొన్నారు. పంగులూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం మండల అధ్యక్షురాలు తేళ్ల నాగమ్మ అధ్యక్షతన జరిగిన పంగులూరు మండల సర్వసభ్య సమావేశంలో, వీరయ్య మాట్లాడాడు. సమావేశంలో ఎలక్ట్రిసిటీ ఏఈ ఆంజనేయులు మాట్లాడుతుండగా, వీరయ్య పై విషయాలను ప్రస్తావించారు. చందలూరు గ్రామంలో కూడా, 40 కరెంటు స్తంభాలు కావాలని దరఖాస్తు చేసి చాలా కాలమైనా, ఇంతవరకు అధికారులు స్పందించలేదని, అసలు ఇస్తారో, లేదో కూడా తెలియని పరిస్థితి ఉందని చందలూరు ఎంపిటిసి వాసవి తెలియజేశారు. విద్యాశాఖ తరపున ఆ శాఖ ప్రతినిధి నాడు-నేడు పథకం గురించి మాట్లాడుతుండగా, నూజిల్లపల్లి గ్రామంలో నాడు-నేడు ఫస్ట్ ఫేస్ కింద, పాఠశాలలో పనులు చేశామని, అందుకు సంబంధించిన బిల్లులు ఇంతవరకు రాలేదని ఆ గ్రామానికి చెందిన కే రవిబాబు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అలవలపాడు పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు, పాఠశాలకు సరిగా రావడం లేదని, కొంతమంది



సమావేశంలో మాట్లాడుతున్న తేళ్ల నాగమ్మ

సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఇంకా అనేక సమస్యలను కూడా సమావేశం చర్చించింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎంవి రమణమూర్తి మాట్లాడుతూ మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని అన్నారు. జగనన్న కాలనీలో నిర్మాణాలు పూర్తయిన ఇళ్లలో ఈ నెల 21వ తేదీన గృహ ప్రవేశాలు జరపాలని కోరారు. అధికారులు జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాల్లో, తమ వంతు పాత్ర పోషించి, త్వరగా నిర్మాణాలు పూర్తయ్యే విధంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రామ్ కుమార్, రామకూరు పశువైద్యాధికారి మురళీకృష్ణ, డాక్టర్ మల్లికార్జునరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివయ్య, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, విద్యాశాఖ తరపున సుబ్బారావు తదితరులు మాట్లాడారు. వేదికపై జడ్పిటిసి రాయిని ప్రమీల, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రాయిని వెంకట సుబ్బారావు, పంగులూరు గ్రామ సర్పంచి గుడిపూడి నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

రఘురామశర్మకు పురస్కారం

ప్రజాశక్తి-అద్దంకి



ఉత్తమ ఉపాధ్యాయుడు, నటులు, గాయకుడిగా గుర్తింపు తెచ్చుకునర్న వారణాసి రఘురామశర్మకి పుట్టంరాజు రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్టు తొలి కళాపురస్కారం అందించారు. పురస్కార నగదు రూ.5 వేలతో పాటు, మెమెంటో, అభినందన పత్రం, పట్టువస్త్రాలతో సన్మానించ నున్నట్లు రామచంద్రమూర్తి తెలిపారు. పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యాన ఘంటసాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా 3,4 తేదీల్లో అద్దంకిలో ట్రాక్స్ ఆధారంగా ఘంటసాల పాటల పోటీలను నిర్వహించనున్నట్లు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.


కృష్ణ సంస్మరణ సభలో పాటలుపాడుతున్న గాయకులు

ఘనంగా కృష్ణ సంస్మరణ సభ

ప్రజాశక్తి - దొనకొండ:

స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో కొంగలేటి దేవానంద్ ఆధ్వర్యంలో నట శేఖర కృష్ణ సంస్మరణ సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విజయవాడకు చెందిన గాయకుల బృందం కృష్ణ సినిమాల్లోని ఆల్‌టైమ్ హిట్ సాంగ్స్‌ను ఆలపించి అభిమానులను అలరించారు. తెలుగు వెండి తెర గతీ, గమనాన్ని పరుగులెత్తించిన కృష్ణ అభిమానుల్లో తాను ఒకడినని, ఆయన్ను స్మరించుకోవడం ఎంతో గౌరవప్రధమన్నారు. టక్కరి దొంగ చక్కని చుక్క సినిమా నుంచి నడకలు చూస్తే మనసవుతుంది అనే గీతాన్ని ఆలపించి తన అభిమానాన్ని దేవానంద్ చాటుకున్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్, ఎంఈఓ ఎన్.సాంబశివరావు, కార్యదర్శి పి.క్రిష్ణమూర్తి, గుంటు పోలయ్య, టి.కోటిరెడ్డి, షేక్.గఫార్, బత్తుల వెంకట సుబ్బయ్య తదితరులున్నారు.

లక్ష్యసాధన కోసం పాటుపడాలి

ప్రజాశక్తి-దరిశి

విద్యార్థులు లక్ష్యసాధన కోసం పాటుపడాలని కురిచేడు ఎంపిడిఒ భవ్య అన్నారు. దరిశి ప్రభుత్వ డిగ్రీ కాలేజిలో కెరియర్ డెవలప్‌మెంటు మీద అవగాహన సదస్సు బుధవారం ప్రిన్సిపల్ పివి కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొని వి. భవ్య మాట్లాడుతూ విద్యార్థులు గ్రూపు పరీక్షలకు ప్రాముఖ్యతనిచ్చి చదవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న సీఐ రంగానాద్

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి -శింగరాయకొండ

స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా శింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ నియంత్రణపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల వద్ద నుంచి కందుకూరు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐ దాచేపల్లి రంగనాథ్ మాట్లాడుతూ ట్రాఫిక్ వల్ల కలిగే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని కారణంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థి దశ నుంచి ట్రాఫిక్ నిబంధల గురించి తెలుసుకొని పదిమందికి అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు లక్ష్మణ్, అకాడమిక్ డీన్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఉపాధిహామీ పనిదినాలు పెంచాలి

ప్రజాశక్తి-కనిగిరి

ఉపాధిహామీ పనిదినాలు ఏడాదికి 200 రోజులకు పెంచాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని చాకిరాలలోని పొలాల్లో పనిచేస్తున్న కూలీలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమకు తగినన్ని పనులు దొరక్క నిత్యావరసరాల ధరలు పెరిగి జీవనం కష్టతరంగా ఉందని వ్యవసాయకూలీలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీల వలసలను నివారించేందుకు ఉపాధిహామీ పనిదినాలు ఏడాదికి 200 రోజులు పెంచాలని ,కనీస వేతనం రూ 600 వచ్చే విధంగా నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏలూరుజిల్లా


కూలీలతో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

జంగారెడ్డిగూడెంలో డిసెంబర్ 8,9,10 తేదిల్లో జరగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆయన వెంట వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


ఎన్నికైన వికలాంగుల కమిటీ

వికలాంగుల సమావేశం

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల పరిధిలో శ్రీసాయికష్ణ వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్యర్యంలో పామూరు మండల దివ్యాంగుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దోసపాటి నరసయ్య మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల గురించి చర్చించారు. తదుపరి మండల దివ్యాంగుల కమిటీ ఎన్నిక సమావేశం జరిగింది. మండల అధ్యక్షుడు చందా కాశిరెడ్డి, ఉపాధ్యక్షుడుగా గూడూరి సురేష్, కోశాధికారిగా తమటం సుబ్బరాయుడు, కార్యదర్శిగా పగడాల చక్రిరావు, ఉపకార్యదర్శిగా షేక్.అహ్మాద్, కార్యవర్గసభ్యులుగా కుమ్మరకుంట్ల లక్ష్మమ్మ, తమటం కుంటయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంధ్య, కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కాజా, హనుమంతునిపాడు మండల అధ్యక్షుడు కత్తి ఏబు, మద్దిశెట్టి భారతి, షేక్.నాగూర్‌బి పాల్గొన్నారు.


క్రిస్టియన్‌పాలెంకు మంచినీళ్లు ఇవ్వాలని ధర్నా

తాగునీటి కోసం ధర్నా

ప్రజాశక్తి-దరిశి

దరిశిలోని క్రిష్టియన్‌పాలెంకు ఎన్ఎపి తాగునీరు ఇవ్వాలని రాష్ట్ర దళితసేన దరిశి నియోకవర్గ ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్‌కుమార్ అన్నారు. దరిశిలోని క్రిష్టియన్‌పాలెంకు వెళ్ళే రోడ్డులో ఎన్ఎపి ట్యాంక్ వద్ద మహిళలతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ తూర్పు చౌటపాలెం, శామంతపూడి గ్రామాలకు క్రిష్టియన్ పాలెం మీదుగా త్రాగునీరు వెళుతున్నా 5 నెలల నుండి తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు స్పందించి క్రిష్టియన్‌పాలెంకు త్రాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో అబ్రహ్మాం, యల్లమంద, మహిళలు పాల్గొన్నారు.


తర్లుపాడు, మార్కాపురం రోడ్డు

త్వరలో రోడ్డు విస్తరణ పనులు

ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-తర్లుపాడు

ఎన్నో దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని తర్లుపాడు మార్కాపురం ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని మార్కాపురం శాసనసభ్యుడు కుందురు నాగార్జునరెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో ఆర్ అండ్ బి రోడ్లను రెండు దశలుగా విభజించిందని అందులో మొదటి దశ జాతీయ రహదారులను కలుపుతూ ఉండే రోడ్లు విస్తరణ పనులు జరుగుతున్నాయని, 2వ దశలో మిగిలిన రోడ్ల విస్తరించడం అభివద్ధి పరిచే కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుడుతుందన్నారు. బుధవారం మండలంలోని సీతా నాగులవరం గ్రామ సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఈ విషయం వెల్లడించారు. రాబోయే ఎనిమిది నెలల్లో మార్కాపురం నుంచి తర్లుపాడు ఆర్‌అండ్‌బి రోడ్డును డబల్ రోడ్డుగా చేయటానికి టెండర్లను పిలుస్తారని తెలిపారు. ప్రస్తుతం తర్లుపాడు టూ మార్కాపురం రోడ్డుకు ఆర్ అండ్‌బి అధికారులు మరమ్మత్తులు చేపడతారని తెలిపారు.


జంకె వెంకటరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

'జంకె'ను సన్మానించిన జడ్‌పిటిసి

ప్రజాశక్తి-పెద్దారవీడు

మార్కాపురం మాజీ శాసనసభ్యుడు జంకె వెంకటరెడ్డి ప్రకాశం జిల్లా వైసిపి అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పెద్దరావీడు జడ్‌పిటిసి యేర్వ చలమారెడ్డి, మండల అధ్యక్షుడు బెజవాడ పెద్దగురవయ్య ఆధ్వర్యంలో బుధవారం జంకె వెంకటరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైడి.పాడు సర్పంచ్ బలుసుపాటి నాగరాజు, మండల వైసిపి నాయకులు వల్లెల ఈశ్వర్‌రెడ్డి, చిమట వెంగయ్య, శివాపురం డీలర్ మెట్టు భాస్కర్‌రెడ్డి, ఏర్వ వెంకటరెడ్డి, చెన్నారెడ్డి ఉన్నారు.

గురజాడకు నివాళి

ప్రజాశక్తి-దరిశి

గురజాడ వెంకట అప్పారావు వర్థంతి వేడుకలు బుధవారం పొతకమూరు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డి. వెంకటరెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంతి, వీరాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరు లామ్‌ఫామ్ ఫార్మర్‌లో రైతు ప్రదర్శన

ప్రజాశక్తి-దరిశి

డిశంబరు 3,4,5 తేదీలలో గుంటూరు లామ్‌ఫామ్ ఫార్మర్‌లో రైతు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు దరిశిలోని ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కెవికె శాస్త్రవేత్త దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై సదస్సు మరియు ప్రదర్శన జరుగుతుందని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రదర్శనకు రైతులు అధికసంఖ్యలో హాజరు కావాలన్నారు.

పోలీస్ కస్టడీలో

నయీమ్ అనుచరుడు

బ్యాంకు ఉద్యోగి మన్నం ప్రసాద్ హత్య కేసులో నిందితుడు

ప్రజాశక్తి-శింగరాయకొండ

నయీమ్ అనుచరుడిని శింగరాయకొండ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతను 2005లో శింగరాయకొండ కోఆపరేటివ్ బ్యాంకులో పనిచేస్తున్న మన్నం ప్రసాద్ హత్య కేసులో నిందితుడు. అప్పుడు బ్యాంకులో పనిచేస్తున్న ప్రసాద్‌ని సుమోలో వచ్చి నల్లమల నల్లత్రాచుల పేరుతో హత్య చేశారు. అప్పుడు ఆ కేసు సంచలనంగా మారింది.


హైదరాబాద్‌లో నయీమ్‌కి అనుచరుడుగా ఉన్న ముద్దునూరి శేషయ్య అలియాస్ శేషన్న అలియాస్ పెద్దన్న అనే వ్యక్తి 2005లో శింగరాయకొండలో బ్యాంకులో ఓ వ్యక్తిని చంపానని ఒప్పుకున్నాడు. అప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ కేసును పోలీసులు మరోసారి పరిశీలించి.. తెలంగాణ పోలీసులతో మాట్లాడి.. వివరాలు సేకరించారు. నయీమ్ అనుచరుడిగా ఉన్న ముద్దునూరు శేషయ్యను శింగరాయకొండకు బుధవారం రాత్రి తీసుకొచ్చారు. జరుగుమల్లి ఎస్ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి స్పెషల్ పార్టీ పోలీసుల సహకారంతో శింగరాయకొండ సర్కిల్ కార్యాలయానికి బుధవారం రాత్రి తీసుకొచ్చారు. ఆయనను ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం తీసుకున్నారు. 2005లో మన్నం ప్రసాద్‌ను కోపరేటివ్ బ్యాంకులో ఉండగా హత్య చేశారు. పోలీసులే హత్య చేసి ఉంటారని అప్పట్లో ప్రచారం సాగింది. అయితే హైదరాబాద్‌కు చెందిన నయీమ్ అనుచరుడు శేషయ్య తానే హత్య చేశానని ఒప్పుకోవడంతో పోలీసులు కస్టడీలోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. శింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో కస్టడీలోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. ఇతనిపై అటు తెలంగాణలోనూ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లోనూ 30 కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులలో బెయిల్ తీసుకొచ్చి.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ నుంచి బిజెపిలో శాసనసభకు పోటీ చేసే యోచనలో ఉన్నట్లు అతని అనుచరులు చెబుతున్నారు. నయీమ్ అనుచరుడు రావటంతో ఆయన అనుచరులు కూడా భారీగా కారులో శింగరాయకొండ చెక్కర్లు కొడుతున్నారు.

పేద విద్యార్థులకు

మంచి భవిష్యత్ కోసమే విద్యాదీవెన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో జగనన్న విద్యా దీవెన పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలుచేస్తోందని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. జగనన్న విద్యా దీవెన నాల్గవ త్రైమాసిక నిధుల పంపిణీ కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా మదన పల్లి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేలా అధికారులు స్థానిక డి.ఆర్.సి సమావేశ మందిరంలో ఏర్పాట్లు చేశారు. అనంతరం కలెక్టర్ విజయకృష్ణన్, శాసనసభ్యులు రఘుపతి ద్వారా విద్యార్థులకు చెక్కు రూపంలో నగదు పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా నిర్వహించారు. కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ బాపట్లలో ఎస్.సి, ఎస్.టి, బి.సి, ఇ.బి.సి, ముస్లిం, క్రిస్టియన్, మైనారిటీ, కాపు సామాజిక వర్గాలలోని 34,159 మంది విద్యార్థులకు రూ.24.44 కోట్ల నగదు వారి తల్లుల ఖాతాలకు జమైందన్నారు. కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి డి.కల్పన పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

బాలల భవిష్యత్తుకు విద్యే ఆస్తి

- కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ - అమ్మ ఒడి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాలలకు అందించే విద్యే వారి భవిష్యత్తుకు ఆస్తి అని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. కోవిడ్‌తో తల్లిదండ్రులు ఇద్దరినీ, లేదా తల్లిని కోల్పోయిన విద్యార్థులకు 'జగనన్న అమ్మ ఒడి' ద్వారా నిధుల విడుదల కార్యక్రమం కలెక్టరేట్‌ని స్పందన హాలులో బుధవారం జరిగింది. గ్రామ, వార్డు సచివాలయ విభాగం, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. విద్యార్థుల చదువులకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా వారి తల్లుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందన్నారు. కోవిడ్‌తో తల్లిని కోల్పోయిన విద్యార్థులను దష్టిలో పెట్టుకుని వేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాలలోనే నిధులు డిపాజిట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇందులో భాగంగా జిల్లాకు రూ.15.34 లక్షలను విడుదల చేసిందన్నారు. వీటిని అర్హులైన 118 మంది విద్యార్థుల బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రూ.15.34 లక్షల విలువైన మెగా చెక్కును ఆయన అందించారు. కార్యక్రమంలో డిఇఒ బి.విజయభాస్కర్, డిప్యూటీ డిఇఒ అనితారోజ్ రాణి, ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ సుబ్బారావు, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా కో-ఆర్డినేటర్ ఉషా పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన జాగరణ

బకాయిలు చెల్లించాలని నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగుల పిఎఫ్, ఎపిజిఎల్, మెడికల్ రీయంబర్స్‌మెంట్‌కు బిల్లుల చెల్లింపులో ప్రభుత్వ చర్యలకు నిరసనగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన జాగరణ కార్యక్రమం బుధవారం రాత్రి జరిగింది. ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ రాష్ట్ర గౌఐరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న పొదుపు మొత్తాలు వారి అవసరాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ నెలల తరబడి విడుదల కావటం లేదన్నారు. ప్రభుత్వానికి అనేక సార్లు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా లేదన్నారు. ఫలితంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి సొంత అవసరాల కోసం దాచుకున్న డబ్బులు సమయానికి అందక తీవ్రమైన ఆందోళన, ఆవేదనలో ఉన్నారన్నారు. దీంతో అనేక శుభకార్యాలు వాయిదా పడిన సందర్భాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ చర్యలకు నిరసనగా బకాయిలు వెంటనే చెల్లించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నాచౌక్ వద్ద మహాధర్నాకు పిలుపు ఇచ్చిందన్నారు. శాంతియుతంగా చేస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి పోలీస్‌స్టేషన్‌కు తరలించటం అమానుషమన్నారు. ప్రజాస్వామిక హక్కులకు భంగం కలిగించే ప్రభుత్వ నియంతృత్వ చర్యలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, తాలూకా కేంద్రాలలో నిరసన జాగరణ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి కె.లక్ష్మినారాయణ, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్స్ డి.వీరాంజనేయులు, వై.వెంకటరావు, సీనియర్ నాయకులు కె.ఆదినారాయణ, జి.శేషయ్య, మండల బాధ్యులు కె.హనుమంతరావు, బి.ఆంజనేయులు. జి.హరిబాబు పాల్గొన్నారు.

చీరాల: యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయలను, అక్రమ అరెస్టులు చేయటం ప్రభుత్వ హేయమైన చర్య అని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బండి బిక్షాలబాబు పేర్కొన్నారు. బుధవారం రాత్రి స్థానిక గడియార స్తంభం సెంటర్లో యుడిఎఫ్ నాయకులు నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు పాపారావు, షేక్ జానీబాషా, కుర్రా శ్రీనివాసరావు, కుర్రా రామారావు, కె.వీరాంజనేయులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దామచర్ల జనార్థన్

2 నుంచి

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అధికార వైసిపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపునిచ్చారు. ఒంగోలు నియోజకవర్గంలో ఈ నెల రెండు నుండి టిడిపి నిర్వహించబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి ప్రణాళిక తయారు చేయడానికి బుధవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. దామచర్ల మాట్లాడుతూ ఈ నెల 2 నుండి 30 రోజుల పాటు "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని ప్రజల వద్దకు వెళ్లి నేరుగా వాళ్ళ సమస్యలను లిఖిత పూర్వకంగా నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

6 గంటలు ఆలస్యంగా..

- ప్రజాభిప్రాయ సేకరణ సభ నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం
- రైతులకు భోజనం, మంచినీటి వసతి కూడా కల్పించని వైనం
- ఆగ్రహంలో సభ నుంచి వెళ్లిపోయిన అన్నదాతలు

ప్రజాశక్తి-కనిగిరి

గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయాల సేకరణ కోసం కనిగిరి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం సమీపంలో బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభ ఆరు గంటలు ఆలస్యంగా జరిగింది. ఉదయం పది గంటలకు సభ ప్రారంభమవుతుందని అధికారులు ప్రకటించారు. రైతులు పది గంటల కల్లా సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అధికారులు మాత్రం సాయంత్రం నాలుగు గంటలకు వరకు సభను ప్రారంభించలేదు. దీనికి తోడు మంచినీటి, భోజన వసతి కూడా కల్పించకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ నుంచి వెళ్లిపోతుండగా రెవెన్యూ అధికారులు, పోలీసులు సర్దిచెప్పి ఆపేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్‌ను కొంతమంది రైతులు హైవే నిర్మాణంలో తాము కోల్పోతున్న భూములకు ఎంత నష్టపరిహారం ఇస్తారని అడిగారు. జేసీ మాట్లాడుతూ ఈ ప్రజాభిప్రాయ సేకరణ సభ కేవలం పర్యావరణానికి ఏదైనా ఇబ్బంది ఉంటుందా? అనే దానిపై మాత్రమేనని నష్టపరిహారం ఎంత వస్తుందనే అంశం మీద కాదని దానికి మరో సమావేశం ఉంటుందని రైతులకు తెలిపారు. తాము ఆశించిన సమాధానం అధికారుల నుంచి రాకపోవటంతో విసుగు చెందిన రైతులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. దీంతో అధికారులు అక్కడ ఉన్న అతికొద్ది మంది రైతులతోనే తూతూమంత్రంగా అభిప్రాయ సేకరణ చేశారు.


మాట్లాడుతున్న జేసీ అభిషిక్త్ కిషోర్

నకిలీ పురుగుమందులను అరికట్టాలి

- మిర్చి రైతులకు వ్యవసాయశాఖ తగిన సూచనలివ్వాలి - రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నకిలీ పురుగుమందులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతుసంఘం రాష్ట్రకార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి కోరారు. మిర్చి రైతులకు ముందుస్తుగా ప్రభుత్వం, వ్యవసాయశాఖ వారు తామర తెగుళ్లపై తగు సూచనలు, సలహాలు ఇచ్చి ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం అమ్మనబ్రోలులో రైతు, కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఇపుడిప్పుడే తామర పురుగు ఆశిస్తుందని తెలిపారు. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ధర ఆశాజనకంగా ఉండటంతో ఎక్కువమంది రైతులు మిర్చి పంట సాగు చేశారని, ఈ నేపథ్యంలో రైతులు పంటను కాపాడుకోవడానికి పురుగుమందుల షాపువాళ్ళు చెప్పిన మందులు విచ్చలవిడిగా వాడి నష్టపోతున్నారని పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం, వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు తగు సూచనలు, సలహాలు ఇచ్చి పెట్టుబడి తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం పంటల బీమా నష్టపరిహారం అందక జిల్లాలో 38 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఈ ఏడాది అటువంటి పరిస్థితులు తలెత్తకుండా నకిలీ పురుగుమందులను అరికట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శులు పమిడి వెంకట్రావు, జె.జయంతిబాబు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు, సహాయ కార్యదర్శులు ఎస్‌కె.మాబు, టి.శ్రీకాంత్, రైతుసంఘం మండల కార్యదర్శి కాకాని సుబ్బారావు, జి.బసవపున్నయ్య పాల్గొన్నారు.


మిర్చి పంటను పరిశీలిస్తున్న రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి